ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 13.06.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అధికారిక దర్యాప్తును ప్రారంభించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు తెలిపారు.
2. ప్రమాద ఘటన పట్ల రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేత తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.
3. అహ్మదాబాద్ దుర్ఘటన పట్ల ప్రపంచ దేశాల నాయకులు తీవ్ర దిగ్బ్రాంతి విచారం వ్యక్త చేస్తున్నారు.
4. కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కొంకణ్, గోవా, మహారాష్ట్రలలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

----------------------

**FUR. REV. AIR INDIA CRASH**

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై - విమాన ప్రమాద ధర్యాప్తు సంస్థ AAIB అధికారిక దర్యాప్తును ప్రారంభించిందని పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు తెలిపారు. విషయాన్ని వివరంగా పరిశీలించడానికి ప్రభుత్వం బహుళ విభాగాల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కూడా మంత్రి తెలిపారు. విమాన భద్రతను పటిష్టం చేయడానికి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని చెప్పారు.

**---------- బైట్ రామ్మోహన్ నాయడు ---------**

నిన్న అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంతో లండన్‌కు వెళ్లే విమానంలో 241 మంది మరణించారని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. బోయింగ్ 787-8 విమానంలో 242 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ జాతీయులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులు, ఒక కెనడా జాతీయుడు ఉన్నారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నాయకుడు విజయ్ రూపానీ కూడా ఉన్నారు. విశ్వాశ్ కుమార్ రమేష్ అనే ప్రయాణీకుడు మాత్రం ప్రమాదం నుండి బయటపడ్డాడు. విమానం పైలట్ మధ్యాహ్నం ఒంటి గంటా 39 నిమిషాలకు టేకాఫ్ అయిన వెంటనే అత్యవసర పరిస్థితిని సూచిస్తూ పైలట్ 'మేడే' డిస్ట్రెస్ కాల్ చేశాడు. ఇద్దరు పైలట్లలో కెప్టెన్ సబర్వాల్‌కు 8 వేల 200 గంటల విమానయాన అనుభవం ఉండగా, కుందర్‌కు 1,100 గంటలు విమానయాన అనుభవం ఉంది.

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేస్తామని ప్రకటించారు. గాయపడిన వారి వైద్య ఖర్చులను టాటా గ్రూప్ భరిస్తుందని, వారికి పూర్తి సంరక్షణ మద్దతు లభించేలా చూస్తుందని హామీ ఇచ్చారు. బిజె మెడికల్ కాలేజీ కొత్త హాస్టల్ నిర్మాణానికి కూడా సహాయం చేస్తుందని చెప్పారు.

ప్రమాదం తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా అహ్మదాబాద్‌ను సందర్శించారు. పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించి సహాయ చర్యలను సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా.... ఈ దురదృష్టకర సంఘటనతో మొత్తం దేశం దిగ్భ్రాంతికి గురైందని, ఈ విషాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు దేశ పౌరులందరూ సంఘీభావంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సంఘటనకు కారణాన్ని గుర్తించడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికే అధికారిక దర్యాప్తు ప్రారంభించిందని తెలిపారు.

-------- బైట్ - అమిత్ షా ------

**NSD**

-------------------

**PLANE CRASH - CONDOLENCE**

ఈ విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతికి గురై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక సోషల్ మీడియా పోస్ట్ లో ఉప రాష్ట్రపతి బాధితులకు తన ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం మాటల్లో చెప్పలేని హృదయ విదారకమైన ఘటన అని ప్రధానమంత్రి నరేంద్రమోది పేర్కొన్నారు. బాధితులకు సహాయం చేయడానికి పనిచేస్తున్న మంత్రులు, అధికారులతో తాను సంప్రదింపుల్లో ఉన్నానని అన్నారు. బాధితులందరి కుటుంబాలకు తన ప్రగాడ సానుభూతి, విచారం వ్యక్తం చేశారు.

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ జైశంకర్ తన సందేశంలో, బాధిత కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు.

ఈ ప్రమాదంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా - గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి రుషికేష్ పటేల్‌తో మాట్లాడి బాధితులకు ఆరోగ్య సౌకర్యాలు, సహాయ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విమాన ప్రమాదంలో చాలా మంది మరణించారనే వార్త చాలా బాధాకరంగా ఉందని నడ్డా సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాద సంఘటన హృదయ విదారకమని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రయాణీకులు, సిబ్బంది కుటుంబాలు అనుభవిస్తున్న బాధ, ఆందోళన ఊహించలేనిదని, ఈ కష్టమైన సమయంలో తను బాధిత కుటుంబాలకు ప్రగాడ సానుభూతి, విచారం  తెలుపుతున్నానని, వారి కుటుంబాలు క్షేమం కోసం ప్రార్థిస్తున్నానని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

-------------------

**PLANE CRASH - DNA TESTING**

ఎయిర్ ఇండియా విమాన ప్రమాద సంఘటన దృష్ట్యా గుజరాత్ ప్రభుత్వం అహ్మదాబాద్‌లోని B.J. మెడికల్ కాలేజీలో DNA పరీక్ష ఏర్పాట్లు చేసింది. పిల్లలు, బాధితులను త్వరగా గుర్తించడానికి విమాన ప్రయాణీకుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు, ముఖ్యంగా వారి తల్లిదండ్రులు గుర్తింపు కార్డులను సంఘటనా స్థలంలో అధికారులకు సమర్పించాలని కోరారు. గుజరాత్ ఆరోగ్య శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ధనంజయ్ ద్వివేది మీడియాతో మాట్లాడుతూ... గాయపడిన 50 మందిని అహ్మదాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చామని, వారికి ఉత్తమ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రయాణికులు, ఇతర గాయపడిన వారి వివరాల కోసం సివిల్ ఆసుపత్రి హెల్ప్ లైన్ నంబర్లు - 6357373831, 6357373841 జారీ చేసిందని ద్వివేది చెప్పారు.

**NSD**

-------------------

**PLANE CRASH - CONDOLENCE**

ఈ విమాన ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం సంతాపం వ్యక్తం చేశారు. ఇది అత్యంత దురుదృష్టకరమైన సంఘటన అని ఆయన తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

నేపాల్ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ సంతాపం తెలియజేశారు. అలాగే

ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటరస్ ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారు మనో నిబ్బరంతో ఉండాలని ఆకాంక్షించారు.

**NSD**

-------------------

**IMD - WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కొంకణ్, గోవా, మహారాష్ట్రలలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 60 నుండి 70 కిలోమీటర్ల

వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లో రాబోయే రెండు, మూడు రోజుల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది. ఇలా ఉండగా ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో వేడిగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే 24 గంటల్లో ఇవే పరిస్థితులు ఉంటాయని IMD పేర్కొంది.

జమ్మూ కాశ్మీర్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ , పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాలలో రేపటి వరకు తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని IMD సీనియర్ శాస్త్రవేత్త నరేష్ కుమార్ ఆకాశవాణికి తెలియజేశారు.

**-------- బైట్ - నరేష్ కుమార్ ----------**

**NSD**

**-------------------**

**NIA - SEARCHES**

బబ్బర్ ఖల్సా అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ జరిపిన - అమృత్‌సర్ పోలీస్ పోస్ట్ గ్రెనేడ్ దాడి కేసుకు సంబంధించి, పంజాబ్, హర్యానాలోని పలు ప్రాంతాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ NIA సోదాలు నిర్వహించింది. పంజాబ్‌లోని అమృత్‌సర్, తరన్ తరణ్, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, కపుర్తల రూప్‌నగర్ జిల్లాలతో పాటు హర్యానాలోని సిర్సాలో నిన్న మొత్తం 15 ప్రదేశాలలో సోదాలు నిర్వహించినట్లు NIA ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**-------------------**

**SHUKLA MP-I**

**13.06.2025**

**FUR. REV. AIR INDIA CRASH**

Aircraft Accident Investigation Bureau (AAIB) has initiated formal investigation into Air India plane crash in Ahmedabad. Civil Aviation Minister Ram Mohan Naidu said that the investigation will be done in line

with international protocols set by the International Civil Aviation Organization. The Minister informed that the government is constituting a high-level committee comprising experts from multiple disciplines to examine the matter in detail. The committee will work to strengthen aviation safety and prevent such incidents in future.

Air India has confirmed that 241 people on board its London-bound flight were killed when the aircraft crashed shortly after takeoff from the Ahmedabad airport yesterday. The Boeing 787-8 aircraft was carrying 242 passengers and crew members. The passengers comprised 169 Indian nationals, 53 British nationals, seven Portuguese nationals and one Canadian national. The dead  included several people on the ground. Former Gujarat Chief Minister and BJP leader Vijay Rupani was among the dead. One passenger identified as Vishwash Kumar Ramesh survived the crash. According to Air India, of the 230 passengers, 169 were Indians, 53 British, seven Portuguese and one Canadian. The other 12 people on board were two pilots and 10 crew members. The pilot of the plane issued a 'Mayday' distress call, denoting a full emergency, soon after takeoff at 1.39 pm. The ill-fated flight was under the command of Capt Sumeet Sabharwal along with First Officer Clive Kundar. While Sabharwal has 8,200 hours of flying experience, Kundar 1,100 hours. Aircraft maker Boeing said in a statement that it is in contact with Air India and stands ready to offer any support to the Tata-owned airline. Shares of Boeing fell more than 4 percent yesterday after Air India plane crash. The plane involved was a Boeing 787-8 Dreamliner, delivered to Air India in 2014.

**Tata Group Chairman N Chandrasekaran has announced that the company will provide one crore rupees to the families of each person who lost their life in the tragic crash. He also said that the Tata Group will cover the medical expenses of those who were injured and ensure they receive full care and support. He added that the Tata Group will also help build a new hostel at BJ Medical College as part of its support efforts.**

Union Home Minister Minister Amit Shah visited Ahmedabad hours after the plane crash yesterday. He also held a meeting with Civil Aviation Minister Ram Mohan Naidu, Gujarat Chief Minister Bhupendra Patel, and senior officials to review the relief and rescue operations. Speaking to the media after the meeting, Mr Shah said that the entire nation is shocked by the unfortunate incident, and all citizens of the country stand in solidarity

with the families who have lost their loved ones in this tragedy. He also confirmed that the Ministry of Civil Aviation has already initiated a formal investigation into the incident to determine its cause.

**(BYTE - Amit Shah)**

The Home Minister also visited the Trauma Centre at Ahmedabad Civil Hospital, where several of the injured are being treated. He reviewed the medical arrangements and interacted with doctors and officials overseeing emergency care.

**AGENCIES/PIB/0525**

**SHUKLA MP-I 13.06.2025**

**NIA - SEARCHES**

National Investigation Agency (NIA) has conducted searches at multiple locations in Punjab and Haryana related to the Babbar Khalsa International (BKI) terror organization, in connection with the Amritsar Police Post grenade attack case.

In a statement, the NIA informed that a total of 15 locations were searched across Amritsar, Tarn Taran, Ferozepur, Pathankot, Kapurthala, and Rupnagar districts in Punjab, as well as in Sirsa, Haryana yesterday.

During the searches, several incriminating materials, including mobile phones, digital devices, and documents, were seized. These are being examined for further clues related to the BKI terror syndicate.

The grenade attack on Police Chowki Gumtala under Police Station Cantonment was part of a series of similar attacks carried out by BKI operatives targeting law enforcement establishments in the two northern states. The attack was claimed by Happy Passian, a foreign-based operative of the proscribed BKI.

The NIA further informed that investigations revealed that the grenade, along with the funding for the terror attack, were provided by Sarwan Singh to the perpetrators, Bagga Singh and Mandeep Singh. Bagga was arrested by Punjab Police in February this year, which initially investigated the case. Mandeep Singh, however, remains absconding.

**CB/RAHISUDDIEN/0330**

**SHUKLA MP-II 13.06.2025**

**IMD - WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall in Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal, Konkan, Goa, and Maharashtra over the next three days. Thunderstorms accompanied by lightning and gusty winds, reaching speeds of up to 60 to 70 kilometres per hour, are also expected at isolated places in these states. IMD further said that moderate to heavy rainfall is likely to continue in the northeastern states for the next two to three days.

Meanwhile, heatwave conditions are very likely to persist in Delhi, Punjab, Haryana, Chandigarh, Rajasthan, Uttar Pradesh, and Himachal Pradesh. The IMD has also predicted warm night conditions at isolated places in Delhi, Punjab, Haryana, and Rajasthan over the next 24 hours.

**VISHNU/0637**

**BAIG:SUSHMA NP-II**
**12.06.2025**

**UN CHIEF-PLANCE CRASH**

UN Secretary-General António Guterres has expressed condolences to the families of the victims, the people and government of India, and to other nations affected by the Air India crash in Ahmedabad. He wished a swift recovery to those injured.

UN General Assembly President Philémon Yang also shared his condolences on social media, saying his thoughts are with the victims and their families. He expressed hope that they find strength during this difficult time.

**<><><>BAIG/UN SITE/0224 HRS**

BAIG:AK NP-II 12.06.2025

**TRMUP-PLANE CRASH**

US President Donald Trump has described the Air India plane crash in Ahmedabad as a terrible tragedy and extended his condolences while offering support to the authorities.

President Trump mentioned that the United States is ready to assist in any way possible, emphasizing that while India is a strong country capable of handling the situation, the US is prepared to help immediately if

needed.

The US president also noted the scale of the tragedy, stating that most of the passengers are presumed dead, though there may be a couple of survivors but nobody has any idea at this point. He explained that, before the crash, the plane appeared to be flying normally, with no signs of an explosion, suggesting that the engines may have lost power.

President Trump called the crash one of the worst in aviation history, expressing his sorrow over the magnitude of the incident.

**<>BAIG/ ANI X/WHITE HOUSE /NET/2313 HRS**

**BAIG: SUSHMA NP-II 12-06-2025**

**NEPAL PREZ-PLANE**

Nepal's President Ramchandra Paudel has expressed deep grief over the plane crash that occurred in Ahmedabad, India, today. The President took to social media and expressed grief over the loss of human lives in the tragic incident when an Air India plane bound for the UK from Ahmedabad had crashed just after takeoff.

**<><>Sweta Singh/Kathmandu/MAIL/2151 HRS**